జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 16-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 311 పేజీలు: 4 వెల : రూ.7



# పలాస టు శ్రీలంక






✳ జంట పట్టణాల నుంచి కాసినోకు శ్రీలంక వెళుతున్న కొందరు జీడి వ్యాపారులు ✳ పలాస వ్యాపారి నవీన్ ఆధ్వర్యంలోనే ఈ దందా ✳ వ్యాపారులకు మందు, విందుతో పాటు యువతులతో మసాజ్ ✳ ఎవరికీ అనుమానం రాకుండా తరలింపు ✳ తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం అంటూ ఈ దందాలోకి ✳ వారి వలలో చిక్కి తండ్రి అంత్యక్రియలకు సైతం రాని కుమారుడు ✳ జూదమాడి సర్వం కోల్పోతున్న వ్యాపారులు ✳ అప్పులపాలై షాపులు తెరవని పలువురు వ్యాపారులు

**శ్రీకాకుళం క్రైం, ఏప్రిల్ 15 (వార్త):** పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలకు చెందిన కొందరు జీడి వ్యాపారులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదనకు అలవాటు పడి విదేశాల్లో జరుగుతున్న పేకాట క్లబ్‌లకు, మసాజ్ సెంటర్లకు వెళుతున్నారు. జంట పట్టణానికి చెందిన ఓ వ్యాపారి నవీన్ అడుగుజాడల్లో గుట్టుచప్పుడు కాకుండా ఈ దందా కోట్లలో సాగుతోంది. ఈ వ్యక్తి కొందరిని ఏజెంట్లుగా పెట్టి పలాసకు చెందిన కొందరు జీడి వ్యాపారులతో పాటు బడా వ్యాపారులను ఈ ముసుగులోకి లాకి పెద్ద ఎత్తున సొమ్ములు పెట్టేలా మనోడు కదుపుతున్నాడు. గతంలో పలాస-కాశీబుగ్గ జంట పట్టణంలో కొందరితో కలిసి నడిపేవాడు. పోలీసుల నిఘా ఎక్కువ కావడంతో మకాం మార్చేశాడు. ఆ తర్వాత బ్యాంకాక్‌కు తరలించేవాడు. ప్రస్తుతం కొందరిని పలాస నుంచి శ్రీలంకకు తీసుకువెళుతున్నాడు. అక్కడ, మందు, చిందుతో పాటు అందమైన యువతలతో ఆకట్టుకోవడమే గాకుండా తదితర సదుపాయాలు కల్పిస్తూ ఆడిస్తున్నాడు. ఒకరిద్దరికి బాగా డబ్బులు రావడంతో వారి ప్రమోషన్లు చేయిస్తూ మిగతా వారిని అక్కడికి తరలించుకుపోతున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న ఆశతో పలువురు వ్యాపారులు శ్రీలంకకు వెళుతున్నట్టు తెలిసింది. ఇటీవల ఓ వ్యాపారి వీరి వల్లలో చిక్కకుని పెద్ద మొత్తం కోల్పోయినట్టు తెలిసింది. ఆ వ్యాపారి తండ్రి మృతి చెందిన విషయం తెలిసినప్పటికీ అంత్యక్రియలకు సకాలంలో రాలేని పరిస్థితి అతనికి ఎదురైంది. మరికొందరు జీడి వ్యాపారులు ఈ ముఠా వలలో పడి పెద్ద ఎత్తున ఆస్తిని పోగొట్టుకున్నారని తెలిసింది. దీంతో బయటకు చెప్పుకోలేక, తలెత్తుకోలేక షాపులు, పరిశ్రమలు కూడా తెరవడం లేదు. కొందరైతే ఇంటి నుంచి బయటకు కూడా రావడం లేదని వ్యాపారులే చెబుతున్నారు.

(జూదం ఆడిస్తున్న వారి పూర్తి వివరాలు, ఎవరెవరు ఏ మేరకు నష్టపోయారు, పలాస నుంచి శ్రీలంకకు ఏ విధంగా తీసుకువెళుతున్నారు.. వారి చీకటి కోణం తదితర మరిన్ని పూర్తి వివరాలు 'జాతీయ వార్త'లో మరిన్ని కథనాలు త్వరలో..)



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఇంటర్ ఫెయిలైన విద్యార్ధులకు ఉద్యోగ అవకాశాలు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 15(వార్త) :** ఇంటర్ ఫెయిలైన విద్యార్ధులకు జీ.డీ.ఏ, ఐ.సి.యూ, ఓ.టి అసిస్టెంట్, కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు బొల్లినేని మెడ్ స్కిల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ నాగేశ్వరరావు తెలిపారు.

ఇంటర్ పాసైన విద్యార్ధులకు బి.ఎస్సీ / డిప్లొమా పారామెడికల్ / నర్సింగ్ / బి.పి.టి కోర్సులలో ప్రవేశాలు జరుగుతున్నాయని తెలిపారు. డిగ్రీ పాసైన విద్యార్ధులకు పి.జి.కోర్సులను అందిస్తున్నట్లు ఆసక్తి గలవారు సెల్ నెంబర్లు 9121999654కు ఫోన్ చేసి తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. శ్రీకాకుళం సమీపాన రాగోలు నందు గల జెమ్స్ క్యాంపస్ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# వితంతు పింఛన్లు మంజూరు చేయరూ..!

**సరుబుజ్జిలి, ఏప్రిల్ 15(వార్త):** జీవితకాలం తోడునీడుగా బతకాల్సిన వారు అర్ధాంతరంగా ఆయుష్షు తీరిపోయి తను చాలించడంతో ఒంటరిగా జీవితం నెట్టుకు రావాల్సి పరిస్థితి వారిది. ఆర్థిక స్థోమత లేక ప్రభుత్వం పింఛను రూపంలో చేయూత అందిస్తోందని ఆశగా ఎదురుచూసిన వారికి నిరాశే మిగులుతుంది. సమాజంలో అనేక అవమానాలను భరిస్తూ మేమేం చేశాం పాపం%ొ% మాకెందుకు ఈ శాపం అంటూ రోధిస్తున్న వితంతువులు ఎందరో. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ గత ప్రభుత్వం నుంచి దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఏళ్ల తరబడి వితంతు పెన్షన్ కోసం ఎదురుచూసిన వారి కంటే కొద్దికాలంలో వితంతువులుగా మారిన మహిళలకు పెన్షన్ వస్తూ తమకు రాకపోవడంతో మేము వితంతువులం కాదా బాబు అంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నా తీరును చూసిన వారికి కంటతడి



తెప్పించక మానదు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వల్ల ఏళ్ల తరబడి వితంతువులుగా మారిన వారికి అవస్థలు తప్పడం లేదు. కొంతకాలంగా ప్రారంభానికి నోచుకోని పింఛన్ల నమోదు ప్రక్రియ కార్యక్రమం గతేడాది నవంబర్ నుంచి పనిచేస్తుంది. ఈ ప్రక్రియ ప్రారంభం కావడంతో వితంతువులందర్లో ఆనందాలకు అవధుల్లేకుండా పోయాయి. కానీ ఇంతలోనే గతేడాది వితంతువులుగా మారిన వారిని వెబసైట్ తీసుకోకపోవడంతో వారిలో కలవరం మొదలైంది. 2024 నవంబర్ నుంచి వితంతువులుగా మారిన వారికి మాత్రమే వెబ్సైట్లో దరఖాస్తు చేసుకునే ఆస్కారం కల్పిస్తుంది. దీంతో మండలంలోని 21 పంచాయతీల్లో ఏళ్ల తరబడి ఎదురుచూస్తూ ఉన్న వితంతువులు ఆయా కార్యాలయాల చుట్టూ తిరిగినా అధికారులు చేతులెత్తేస్తున్నారు.

ప్రభుత్వ వెబ్సైట్లో ఉన్న కాస్త లోపాన్ని సవరణ చేస్తే తప్ప ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న వితంతువులకు పెన్షన్ వచ్చే ఆస్కారం లేదు. ఇప్పటికే ఈ పెన్షన్ కోసం గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఎన్నికల నిబంధనలు అడ్డు రావడంతో అలాగే ఉండిపోయారు. కూటమి ప్రభుత్వం వితంతు పెన్షన్లకు అవకాశం కల్పించినప్పటికీ పాత వారికి చోటు దక్కడం లేదు.

# ముద్దాయిల కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

**శ్రీకాకుళం, ఏప్రిల్ 15(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశం మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు జిల్లాలో గల జైలు ముద్దాయిలకు గతంలో బెయిల్ ఇచ్చి కూడా నిలిచిపోయిన, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని, మహిళలను బెయిల్పై త్వరితగతిన బయటకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమం ముద్దాయిలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపి పోలీసులు, న్యాయవాదులతో మాట్లాడారు. రానున్న జాతీయ లోక్ అదాలత్ ఉద్దేశించి ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలని జిల్లాలో గల పోలీసు అధికారులు అందరితో కూర్చుని చర్చించి రాజీ పడదగ్గ క్రిమినల్ కేసు లను ఎక్కువ చేయాలని సూచించారు. ప్రమాదవసత్తున జరిగే మోటారు యాక్సిడెంట్ కేసులలో కొంతమంది వ్యక్తులు యాక్సిడెంట్ చేసి వెళ్లిపోవడం చేస్తుంటారు ఇలాంటివారు చేతికి చిక్కక పోవడం వలన ప్రమాదనకు గురి కాబడిన వ్యక్తులు లకు సరియైన న్యాయం చేకూరకపోవడం జరుగుతుంది ఇలాంటి వారికి న్యాయపరమైన హక్కులను వివరిస్తూ వారికి లాభం



చేకూర్చడమే న్యాయ సేవాధికార సంస్థకు తెలిపిన యెడల వారికి న్యాయం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పి భాస్కరరావు ఒకటవ అదనపు జిల్లా జడ్జి, సిహెచ్ వివేక్ ఆనంద్ శ్రీనివాస్ మూడవ అదనపు జిల్లా జడ్జి, ఎస్ ఎం ఫణి కుమార్ నాల్గవ అదనపు జిల్లా జడ్జి, ఆర్ సన్యాసినాయుడు కార్యదర్శి న్యాయ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కె వి ఎల్ హిమబిందు సివిల్ జడ్జ్, పి శ్రీనివాసరావు, జిల్లాలో గల పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు, కె ఆఫీసునాయుడు పాల్గొన్నారు

# పారదర్శకంగా ఓటర్ల జాబితా తయారీ



**శ్రీకాకుళం, ఏప్రిల్ 15(వార్త):** మంగళవారం శ్రీకాకుళం తహశీల్దారు వారి కార్యాలయం, శ్రీకాకుళం నందు ఓటర్ల నమోదు అధికారి, నెం.5 శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం, రెవిన్యూ డివిజనల్ అధికారిణి కె. సాయి ప్రత్యూష అధ్యక్షతన శ్రీకాకుళం నియోజకవర్గంలో వున్న అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులుతో సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ఎన్నికల సంఘ%శీ% వారి ఆదేశాలు ప్రకారం ప్రతి నెల జరుగుతున్న అన్ని రాజకీయ పార్టీల సమావేశం లో మంచి ఓటర్లు జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీల వారు తగు సూచనలు, సలహాలు ఇవ్వవలిసినదిగా తెలియచేసినారు. ఈ సమావేశం లో ఓటర్లు జాబితా లో వున్న మరణించిన, వివాహం జరిగిన ఓటర్లు తొలిగించుటకు చర్యలు తీసికోవలిసినదిగా అన్ని రాజకీయ పార్టీ ల వారు తెలియచేసి వున్నారు. అలాగే ఒక్కే %జూ×జ% కార్డుతో ఒక్క వ్యక్తి కి రొండు ఓట్లు వున్న మొత్తం జాబితా 171 ను అన్ని రాజకీయ పార్టీల వారికి సమావేశం లో ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో శ్రీకాకుళం తహసిల్దార్ ఎస్. గణపతి రావు, శ్రీకాకుళం ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ జి. కె. శ్రీనివాసరావు, తహసీల్దార్, గార తాసిల్దార్ పద్మావతి, మాదారపు వెంకటేష్ – టీడీపీ, కుమారి – కాంగ్రెస్, ఏ.శ్రీనివాసరావు వైఎస్ఆర్సిపి ,ఆర్ .పురుషోత్తం – బిజెపి పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ విద్యార్ధులకు సువర్ణావకాశం

**ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ సమ్మర్ ఇంటర్న్షిప్ ప్రారంభం**

**రూ.1000 మాత్రమే రిజిస్ట్రేషన్ ఫీజు**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 15(వార్త):** ఇంజినీరింగ్ విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. ఈ మేరకు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఉరిటి సాయికుమార్ విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ఎస్డీసీ) ఆధ్వర్యంలో సమ్మర్ ఆన్లైన్ తాత్కాలిక ఇంటర్న్షిప్ కార్యక్రమం–2025 ప్రారంభమైంది. 2025%–26 విద్యా సంవత్సరానికి సంబంధించిన మూడవ, నాలుగవ సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన లభిస్తోంది. కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ శాఖల విద్యార్థులు ఈ ఇంటర్న్షిప్కు అర్హులు. రెండు నెలలపాటు సాగే శిక్షణలో 80 గంటల సిద్ధాంత పాఠాలు, 40 గంటల ప్రాయోగిక శిక్షణ ఉంటుంది. ముఖ్యమైన కోర్సులలో క్లౌడ్ కంప్యూటింగ్, మొబైల్ యాప్ అభివృద్ధి, పైథాన్ ద్వారా డేటా విశ్లేషణ, వెబ్ అభివృద్ధి, అంతర్నిర్మిత వ్యవస్థలు, త్రీడీ ఆటల రూపకల్పన, కాటియా నమూనా రూపకల్పన, రెవిట్ ఆర్కిటెక్చర్ మోడలింగ్ ఉన్నాయి. ఆన్లైన్ విధానంలో అనుభవజ్ఞులైన శిక్షకులు శిక్షణ ఇస్తారు. ప్రతిరోజూ ప్రశ్నాపత్రాలు, ప్రతివారం అంచనాలు, ప్రాజెక్టు సమీక్షలు నిర్వహించబడతాయి. అన్ని అంశాలను విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులకు ఏపీ ఎస్–ఎస్డీసీ ఇంటర్న్షిప్ సర్టిఫికెట్ అందిస్తుంది. ఈ ధ్రువపత్రానికి ఉన్నత విద్యామండలి (ఏపీ ఎస్సీహెచ్ఈ) గుర్తింపు కలదు. ఈ ఇంటర్న్షిప్ను రెండు విడతలుగా నిర్వహించనున్నారు. మొదటి విడత ఏప్రిల్ 28న, రెండవ విడత మే 12న ప్రారంభమవుతుంది. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.1000 మాత్రమే. ఆసక్తిగల విద్యార్థులు https://naipunyam.ap.gov.in/user-registration?pageRonline-short-term-internship వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు ఎగ్జిక్యూటివ్ టెక్నికల్ టీ. శ్రీకన్యను 87907 00295 నంబరులో సంప్రదించవచ్చు.



## ఆదిత్యుడిని దర్శించిన కలెక్టర్ దంపతులు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 15(వార్త):** ప్రత్యక్షదైవం, ఆరోగ్య ప్రదాత సూర్య నారాయణ స్వామి వారిని మంగళవారం జిల్లా కలెక్టర్ స్వప్నల్ దిన్కర్ పుండ్కర్ దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర్ శర్మ ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఆలయ సీనియర్ సహాయకులు అట్టాడ శ్రీనివాస్, జూనియర్ సహాయకులు రమణమూర్తి స్వామి వారి ప్రసాదాలను అందజేశారని డిప్యూటీ కమిషనరు యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు.

## ప్రథమచికిత్స, సీపీఆర్పై అవగాహన




**శ్రీకాకుళం, ఏప్రిల్ 15(వార్త):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీకాకుళం జిల్లా శాఖ వారు, జాయింట్ కలెక్టర్ సూచనల మేరకు స్థానిక సెయింట్ జోసెఫ్ హై స్కూల్లో జూనియర్ రెడ్ క్రాస్ విభాగం ప్రారంభించి, వలంటీర్స్కు ప్రథమ చికిత్స, సిపిఆర్ పై అవగాహన కల్పించారు. రెడ్క్రాస్ జిల్లా చైర్మన్, పి.జగన్మోహన్రావు, స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రభావతి ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. జూనియర్ రెడ్క్రాస్ ద్వారా చేయాల్సిన కార్యక్రమాల ఆవశ్యకత, ప్రథమచికిత్సలో ఉన్న సిపిఆర్, రికవరీ, యాంటీషాక్, ఎలక్ట్రికల్ షాక్, స్నేక్ బైట్ హార్ట్ ఎటాక్ తదితర అంశాల్లో ప్రథమ చికిత్స చేసి ఎలా బ్రతికించాలో జిల్లా రెడ్క్రాస్ ప్రోగ్రాం మేనేజర్ గొలివి రమణ శిక్షణ విద్యార్థులకు ఇచ్చారు. ఈ సందర్భంగా జగన్మోహన్రావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సమాజ సేవకు ముందుండాలని, ప్రథమచికిత్స నేర్చుకుని, రెడ్క్రాస్ ద్వారా మరిన్ని సేవలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ స్కూల్ జూనియర్ రెడ్క్రాస్ కన్వీనర్స్ పి.రామకృష్ణ, ఈ.రమాదేవి, రెడ్క్రాస్ స్టాఫ్ ఉమాశంకర్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత ఆన్లైన్ శిక్షణ

**శ్రీకాకుళం, ఏప్రిల్ 15(వార్త):** మెగా డీఎస్సీ (ఎస్జీటీ %ఆ% స్కూల్ అసిస్టెంట్ – అన్ని సబ్జెక్టులు) పరీక్షలకు సిద్ధమవుతున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన బీసీ, ఈడబ్ల్యూఎస్ (ఈబీసీ), ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు బిసి స్టడీ సర్కిల్ ఉచిత ఆన్లైన్ శిక్షణను అందిస్తోందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు ఇంగ్లీషు మీడియంలలో అందుబాటులో ఉండే ఈ శిక్షణకు టెట్లో ఉత్తీర్ణులైన వారు అర్హులు. టెట్ మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ మార్కుల జాబితాలు, టెట్ మార్కుల జాబితా, కుల ఆదాయ ధృవపత్రాలు (రూ. 2 లక్షల లోపు), రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో శ్రీకాకుళం పట్టణంలోని 80 ఫీట్ రోడ్, టీడీపీ భవనం వెనుక ఉన్న బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు 7382975679, 9295653489 నెంబర్లను సంప్రదించగలరని సూచించారు.

## మహిళా సంఘాల జీవనోపాధులకే రుణ ప్రణాళికలు

**మందస, ఏప్రిల్ 15(వార్త):** ప్రభుత్వం సెర్ప్ సంస్థ ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గ్రామీణ ప్రాంతంలో పేద మధ్యతరగతి మహిళా సంఘ కుటుంబాల జీవనోపాదులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తోందని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన సరియాపల్లి పంచాయతీలో బంజీరు జగన్నాధపురం గ్రామంలో సంఘం సభ్యుల ప్రతీ కుటుంబానికి తమ జీవనోపాధులను మెరుగుపరుచుకోవడానికి చేపట్టిన క్రెడిట్ ప్లాన్ తయారీను పరిశీలిస్తూ మాట్లాడారు. గ్రామంలో స్థానిక పరిస్థితులపై అవగాహన ఉన్న విద్యావంతులు, ఉత్సాహవంతులైన మహిళా ఎన్యుమరేటర్ల ద్వారా అన్ని సంఘాలకు వార్షిక క్రెడిట్ ప్లాన్ ను తయారు చేయిస్తున్నట్లు 2025–26వ ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న రుణం నుండి కనీసం 70 శాతం ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు మీనాక్షి, ముఖలింగంతో పాటు వి.వో.ఏ.రేవతి, భీమారావు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఎక్సైజ్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుళ్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా వెంకటరమణరావు



**శ్రీకాకుళం, ఏప్రిల్ 15(వార్త):** ఏపీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుళ్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన గురువుబెల్లి వెంకటరమణరావు ఎన్నికయ్యారు. జీవీ రమణ శ్రీకాకుళం ఈఎస్ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ వెల్ఫేర్ సంబంధించి వారి సమస్యలపై ఉన్నత అధికారులతో చర్చించి వారి సమస్యలను పరిష్కరిస్తూ అందర్నీ అన్ని విషయాల్లో సంప్రదిస్తూ ముందుకు వెళ్తానని తెలిపారు.



## కూననే రవి అమెరికా పర్యటన విజయవంతంపై హర్షం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 15(వార్త):** అమెరికా పర్యటన ను విజయవంతంగా పూర్తి చేసి జిల్లాకు విచ్చేసిన కూన రవికుమార్‌కు టీడీపీ రాష్ట్ర నాయకులు విభూతి సూరిబాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు ఆయన స్వగృహానికి సూరిబాబు వెళ్ళి మార్యద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సూరిబాబు, పి ఎం జే బాబు, ప్రధాన విజయ్ రామ్, వెంకటరమణతో కలిసి కూన రవి కుమార్ కు ఘనంగా సత్కరించారు. అనంతరం అమెరికా పర్యటన ను గూర్చి కాసేపు చర్చించినట్లు సూరిబాబు తెలిపారు. ఆముదాలవలసలో డిజిటల్ లైబ్రరీ పెట్టనున్నట్లు ఆయన తెలియజేసారని, అన్ని నియోజక వర్గాల లో కూడా డిజిటల్ లైబ్రరీ లు పెట్టాల్సిన అవసరం ఉందని సూరి బాబు అన్నారు

## అంబేడ్కర్‌కు విశ్రాంత ఉద్యోగుల నివాళులు



**మందస, ఏప్రిల్ 15(వార్త):** మందస మండలంలోని రిటైర్డ్ ఉద్యోగులు అంబేడ్కర్ కు ఘనంగా నివాళులఅర్పించారు. సోమవారం మందసలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు అంపోలు త్రినాథరావు, కార్యదర్శి వాయిలపల్లి నారాయణరావు అధ్యక్షతన అంబేడ్కర్ జయంతి జరిగింది. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ జాతికి చేసిన సేవలను వక్తలు వివరించారు. అనంతరం సీనియర్ సిటిజన్స్కు గుర్తింపు కార్డులు అందజేశారు. కార్యక్రమంలో వాయలపల్లి నారాయణరావు, కొర్ల పాపారావు, గుంట చక్రపాణి,గుంట కేశవరావు, వల్లభ హరికృష్ణ, గొర్లె సాంబమూర్తి, వడ్డి అభిమన్యు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులహ్వానం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 15(వార్త):** జిల్లాలో ప్రతిభ కనబర్చిన 5-18 ఏళ్ళు(31 జూలై,2025 లోపు)వయస్సు గల బాలల నుండి కేంద్ర ప్రభుత్వ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ,జాతీయ ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ్ బాల్ పురస్కారాలను ప్రదానం చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తోందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపి ఎస్సిపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం తెలిపారు,మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ,సాంకేతిక పరిజ్ఞానం, విద్య,ధైర్యసాహసాలు,పర్యావరణం,క్రీడలు, కళలు,సంగీతం,నృత్యం, పెయింటింగ్,నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు,నాయకత్వ లక్షణాలు మొదలైన వాటిలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరుస్తున్న భారత సంతతికి చెందిన ఆసక్తిగల గల బాలలు ఈ ఏడాది జులై 31 తేదీ లోపుగా ఈ http:/awards.gov.in ద్వారా దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా పంపించాలని సూచించారు, కేంద్రం నియమించిన కమిటీ ద్వారా పరిశీలించి,ఎంపిక కాబడ్డ బాలలకు న్యూ ఢిల్లీలో 2026, జనవరిలో దేశ రాష్ట్రపతి చేతులు మీదుగా బహుమతితో పాటు,ప్రశంసా పత్రాన్ని,జ్ఞాపికను అందజేయనున్నారని చెప్పారు. మన రాష్ట్రంలో ప్రతిభగల ఆయా రంగాల బాలలను వెన్ను తట్టి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపీ ఎస్సీపిసిఆర్) రాష్ట్రంలోని వివిధ శాఖల ద్వారా వీటిపై విరివిగా అవగాహనా కార్యక్రమాలు, సమావేశాలు, సదస్సులు, నిర్వహించి ఆంధ్ర రాష్ట్ర బాలల ప్రతిభా,పాటవాలు దేశ వ్యాప్తంగా ఇనుమడింపజేసేలా చర్యలు చేపట్టాలని తమ కమిషన్ ఆదేశాలు జారీ చేసినట్టు సీతారాం తెలిపారు.

## నవ ధాన్యాలు సాగు-నేల తల్లి బాగు

**మందస, ఏప్రిల్ 15(వార్త):** నవధాన్యాలు సాగు నేలతల్లి బాగు, పచ్చని పంటకు నవధాన్యాలు మేలు అని పలువురు వక్తలు అన్నారు. మందస మండలంలోని హరిపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ దుర్గవరప్రసద్ మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువుగా నవ ధాన్యాలు సాగు చెయ్యడం వల్ల నేల సారవంతంగా మారుతుందని చెప్పారు. ప్రతీ రైతు నవధాన్యాలు వేసుకోవాలని, ప్రతీ ఇంటిలో చిరునవ్వులతో ఆరోగ్య వంతంగా ఉండాలన్నారు. నవధాన్యాలు సాగు చేపట్టాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్ ఛార్జి సొంత పొలములో తొమ్మిది జాతులు, 25కేజీల 30రకాల విత్తన సేకరణ దినోత్సవం సందర్భంగా ప్రదర్శించారు. రానున్న కాలానికి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రకృతి వ్యవసాయం పునాది వేస్తూ... ప్రతి ఇంట పచ్చని పైరుకు నవధాన్యాలు ఎంతైన అవసరమని నిపుణులు తెలిపారు. కార్యక్రమంలో మహిళాసంఘం అధ్యక్షురాలు తిరుపతమ్మ, సభ్యులు, అంగన్ వాడీ కార్యకర్తలు, రైతులు, గ్రామ పెద్దలు, యూనిట్ ఇంఛార్జి కుమారి, ఐసీఆర్పీ శ్రావణి పాల్గొన్నారు.



# అగ్నిప్రమాదాలపై అవగాహన ర్యాలీ




**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 15(వార్త):** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జ్ఞానభారతి సీనియర్ సెకండరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కార్యదర్శి, ముఖ్య కార్య నిర్వహణ అధికారి జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల స్కూల్ పోలీస్ క్యాడేట్ విభాగం విద్యార్థులు, పదవ తరగతి వరకు విద్యార్థులతో పాఠశాల నుండి పట్టణంలోని బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగించే ప్ల కార్డు లను ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. దాసన్నపేట జంక్షన్ నుండి బస్టాండ్ వరకు ఈ ర్యాలీలో ఇచ్ఛాపురం అగ్నిమాపక కేంద్రం అధికారి ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు. బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించి, అనంతరం అగ్నిమాపక కేంద్ర సిబ్బంది అగ్నిమాపక వాహనంతో విన్యాసాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా జోహార్ ఖాన్ విద్యార్థులతో మాట్లాడుతూ... అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు పూర్తిస్థాయి అవగాహన ఉండాలని, అగ్ని ప్రమాదాలను వెంటనే నివారించడానికి అవగాహన ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మరి ముఖ్యంగా ఇళ్లల్లో గ్యాస్ వాడుతున్న సమయంలో అగ్నిప్రమాదం సంభవించడానికి గల అవకాశాలను, వాటిని వెంటనే నివారించడానికి గల మార్గాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. నిర్లక్ష్యం వలన అగ్ని ప్రమాదం ఎక్కువగా జరుగుతుంటాయని, అప్రమత్తంగా ఉండటమే అగ్ని ప్రమాదాల నివారణలో అత్యంత ముఖ్యమని వివరించారు. అగ్నిమాపక కేంద్రం అధికారులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సూర్యా రావు, నీలాచాలం, కామారాజు, ప్రసాద్, ఈశ్వర రావు,నరేష్, శ్రీనివాస్ ,ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐ బి పండా, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రీ స్కూల్ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 15(వార్త):** మండలంలోని నూతన విద్యా సంవత్సరం 2025-2026కి ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించే దిశగా ప్రతీ పాఠశాలల్లో, ఆయా గ్రామాల్లో, అంగన్వాడి కేంద్రాల్లో ఆవాస ప్రాంతాల్లో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించడమైనది. ప్రతీ విద్యార్థి ప్రభుత్వ బడుల్లో చేరాలని ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యాఫలాల్ని వినియోగించుకోవాలని ఎంఈవో కూరమాన అప్పారావు కోరారు. ముచ్చింద్ర గ్రామంలో పర్యటించి చైతన్యపంచారు. ప్రభుత్వ విద్యాలయాలలో పేద విద్యార్థుల కొరకు ప్రభుత్వం అనేక సౌకర్యములు కలిపించిది, వీటినీ వినియోగించుకొని మంచి విద్యావంతులు అవ్వాలని ఆకాక్షించారు. ముచ్చింద్ర గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు ప్రభుత్వ బడుల ఔన్నత్యాన్ని వివరించి విద్యార్థుల్ని బడిలో చేర్పించారు. స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపడుతున్న ప్రతి పాఠశాల ఉపాధ్యాయుల్ని ఇరువురు లు అభినందించారు. ధర్మపురంలో ఎం ఈ ఓ 2 విశ్వనాథ్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో పాల్గొని విద్యార్థుల్ని బడిలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్లు, మెంబర్లు, గ్రామపెద్దలు, సి అర్ ఎం టి లు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల ఫిషరీస్ విద్యార్థుల సత్తా







**ఆమదాలవలస, ఏప్రిల్ 15(వార్త) :** ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫిషరీష్ విద్యార్థుల ప్రతిభ చాటారు. మార్చిలో జరిగిన పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించారు.ప్రథమ సంవత్సరం విద్యార్థులు అంపోలు అష్మిత- 483,కంచరి గుణప్రియలు -482 ఊట పద్మావతి -473 మర్క్స తో కాలేజీలో ఫస్ట్, సెకండ్, థర్డ్ స్థానాల్లో టాపర్స్ గా నిలవగా సిద్ధాంతం స్పందన 469,ఉంగటి కావ్య-461,పైడి లిఖిత-443,మరియు తోట ఢిల్లేశ్వరి 416 మార్కులు తో తమ సత్తా చాటారు. కొచ్చెర్ల సాయి -953,చుక్కా శ్రావ్య -929,కుప్పిలి స్రవంతి -910,అమలాపురపు తేజేశ్వరి -903,మైలపల్లి కృష్ణ -903,మైలపల్లి పోలీసు -900,మూల కృష్ణ శ్రీ -854,దుమ్ము లక్ష్మణరావు -818 మార్కులు సాధించారు. కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్యామ్ సుందర్, గ్రూప్ అధ్యాపకులు యం. వి రమణ మూర్తి, టి. సుబ్రహ్మణ్యం, డి. నారాయణరావు, స్వామి, అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## తండ్రి, కుమార్తెపై దుండగుడి దాడి



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 15(వార్త):** బోరుభద్ర పంచాయతీ గొదలాం గ్రామంలో తండ్రి, కుమార్తెల పై దాడి చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పిట్ట. పాపారావు ఆరో తరగతి చదువుతున్న తన కుమార్తె లక్ష్మి ప్రియా ను స్కూటీ పైన బోరుభద్ర లో ఉన్న వివేకానంద పాఠశాలకు బయలుదేరారు. స్కూటీపై వెళ్తున్న పాపారావు ను అదే గ్రామానికి చెందిన పిట్ట. ముఖలింగం ఇనుప రాడ్డుతో వెనుక నుండి దాడి చేయడంతో స్కూటీపై నుంచి పాపారావు తో పాటు తన కుమార్తె కింద పడిపోయారు. కింద పడిపోయిన తండ్రి, కుమార్తెను ముఖలింగం తో పాటు పిట్ట లక్ష్మణరావు, రామారావు కర్రలతో దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టారు. అక్కడే ఉన్న స్థానికులు అడ్డుకొని కిందపడిపోయిన తండ్రి, కుమార్తెలపై ముఖంపై నీళు చెల్లి 108 వాహనంలో కోటబొమ్మాళి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వ్యక్తిగత ,ఆస్తి తగదా వల్లే దాడి జరిగిందని పోలీసులతో పాటు స్థానికులు అంటున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సంతబొమ్మాళి ఎస్సై సింహాచలం తెలిపారు.



## పలాస రైల్వే కాలనీలో నాగుపాము కలకలం

**పలాస, ఏప్రిల్ 15(వార్త):** పలాస రైల్వే కాలనీలోని ఆర్పీఎఫ్ బ్యారక్ లో నాగుపాము సంచారం తీవ్ర కలకలం రేపింది. ఆర్పీఎఫ్ బ్యారక్ లోకి దూరిన నాగుపాము అటు ఇటు తిరుగుతు హల్ చల్ చేసింది. నాగుపామును చూసిన ఆర్పీఎఫ్ సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. తక్షణమే కాశీబుగ్గ అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు స్నేక్ క్యాచర్ ఓంకార్ త్యాడితో సంఘటన స్థలానికి చేరుకొని, పామును పట్టుకున్నారు. ఆ పామును కోసంగి పురం సమీపంలోని అటవీప్రాంతంలో విడిచిపెట్టారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఎన్‌సీడీఆర్‌సీ సభ్యుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 15(వార్త):** జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ నందు ఇద్దరు సభ్యుల ఖాళీలకు దరఖాస్తులు అర్హులైన వారు చేసుకొనుటకు ,భారత ప్రభుత్వ వినియోగదారుల శాఖ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడినవని జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ రఘుపాత్రుని చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామకమునకు హైకోర్టు జడ్జ్ లేదా పది సంవత్సరములు అనుభవము గల జిల్లా జడ్జి జిల్లా అదనపు జడ్జ్ లేదా వ్యాపార న్యాయ ఆర్థిక అకౌంటింగ్ తదితర రంగాలలో 25 సంవత్సరముల పైబడి అనుభవము కలిగిన, 50 సంవత్సరముల పైబడిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనవచ్చు. ఆసక్తిగల వారు ఆన్లైన్ ద్వారా https://jagograhakjago.gov.in/ncdrc వెబ్‌సైట్ నందు 23 ఏప్రిల్ 2025 లోగా దరఖాస్తు చేసుకొనవచ్చునని తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, ప్రభుత్వ రంగ సంస్థల స్వతంత్ర గల సంస్థల ఉద్యోగులు ఆన్లైన్ లో చేసిన దరఖాస్తు ప్రతిని సంతకము చేసి సంబంధిత అధికారుల ద్వారా అండర్ సెక్రెటరీ, డిపార్ట్మెంట్ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్ ,రూమ్ నెంబర్ .466 ఏ,కృషి భవన్ ,న్యూఢిల్లీ -110001 కు సంబంధిత ప్రతులను జతచేసి పంపవలెను .దీనికి సంబంధించిన ప్రకటనను consumeraffairs.nic.in వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకొనవచ్చునని తెలియజేశారు.

# 19న విశాఖలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**-పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, ఏప్రిల్ 15(వార్త) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్లాటినం జూబ్లీ (75) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే గౌతు శిరీష క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పరిపాలనలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకెళుతున్నారన్నారు. తెలుగుజాతి ప్రతిష్టను ప్రపంచ స్థాయి తీసుకెళ్లిన వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని ఈ సందర్భంగా ప్రస్తావించారు. విశాఖలోని హెూటల్ దసపల్లాలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఇదిలా ఉండగా మే 28వ తేదీన యుగపురుషుడు, అన్న నందమూరి తారక రామారావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలని ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేశారు. జిల్లాకు సీదరి అప్పలరాజు శని గ్రహమనీ, కొండలను గుట్టలను మింగిన సీదరి అప్పలరాజుగా ఆరోపించారు. వైసీపీ అరాచక పరిపాలనలో అప్పటి పలాస ఎమ్మెల్యే సీదరి అప్పలరాజు అక్రమాలు అన్నిఇన్ని కావన్నారు. ముఖ్యంగా విశాఖపట్నం రాజధాని అవుతుందనే భ్రమను ఉత్తరాంధ్ర ప్రజలలో కల్పించారన్నారు. ఈ నేపథ్యంలోనే పలాసతో పాటు శ్రీకాకుళం ప్రాంతంలోనూ పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆనాటి అక్రమాలపై భూ దందాల, కొండలను గుట్టలను మింగిన సీదరి అప్పలరాజు పై కూటమి ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపించాల్సిన అవసరం ఉందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ఎఫ్ ఐ ఆర్ కట్టాలని, పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవిని ప్రజలు దూరం చేసినప్పటికీ అతనిలో బుద్ధి రాలేదన్నారు. చివరకు శాంతి పద్ధతులను పరిరక్షించే పోలీసులనే దారుణాతి దారుణంగా దూషించడం ఎంత మాత్రం సరికాదన్నారు. పోలీసులను గుడ్డలు ఊడదీసి కొడతామని చెప్పడాన్ని బట్టి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని రామ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే తాను గాజువాక పోలీస్ స్టేషన్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ఫిర్యాదు చేయగా పోలీసులు కూడా రసీదును ఇచ్చారన్నారు. తనకు కావలసింది రసీదు మాత్రమే కాదని, వైయస్ జగన్ పై ఎఫ్ ఐ ఆర్ తెరవాలని కూటమి ప్రభుత్వ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పి విఠల్, బడ్డ నాగరాజు, గాలి కృష్ణారావు, లోడగల కామేశ్వరరావు, పాపారావు, టిడిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడా

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 15(వార్త):** ఐసీడీస్ ప్రాజెక్ట్ పరిధి లో గల 260 అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీ లకు పెరుగుదల పర్యవేక్షణ మరియూ 2 సంత్సరాలు కంటే తక్కువ వయస్సు వున్న పిల్లల పెరుగుదల పర్యవేక్షణ కార్యక్రమం నిర్వహించడంమైనది. ఈ నెల 8 నుంచి 22 వరకు15 రోజులు రోజు వారి నిర్దేశిత కార్యక్రమలను అన్ని అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తారు. పోషణపక్వాడ కార్యక్రమంలో భాగం గా (పోషణ ట్రేకర్ ) యొక్క లబ్దిదారులను పరిచయం చేయటం. ప్రసవా నంతరం కేవలం మొదట ఆరునెలలు తల్లిపాలను ప్రోత్సహించడం. గర్భవతులకు మరియూ కిశోరి బాలికలకు రక్త హీనత అవగాహన కార్యక్రమం నిర్వహించడం. మొదటి 1000 రోజులు పోషకహార ప్రాముఖ్యతను గర్భవతులు, బాలింతలు మరియూ సంరక్షకుల తో సమావేశాలు నిర్వహించును. మొదలగునవి చేయటమైనది. ఈ సమావేశం లో ప్రజా ప్రతినిధులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి , సూపర్వైజర్ లు సుజాత, నీలవేణి, లక్ష్మి, పల్లవి, పుష్పలత, . కృష్ణవేణి, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు గల తల్లులు పాల్గొన్నారు.



# ఉద్దానం ప్రాజెక్టు ద్వారా పలాసకు మంచినీటి సరఫరా




**పలాస, ఏప్రిల్ 15(వార్త) :** ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు పలాస కాశీబుగ్గ పట్టణ ప్రజలకు అతి త్వరలో త్రాగునీరు అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఉదానం ప్రాజెక్టు ద్వారా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కి శరవేగం మంచినీరు ఏర్పాటు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ నడిపిన రామారావు అన్నారు. మంగళవారం ఉద్దానం ప్రాజెక్ట్ నుంచి పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలకు త్రాగునీరు సరఫరా కొరకు వేస్తున్న పైపులను తనిఖీ చేశారు. పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలకు చిరకాల కోరికగా ఉన్న, ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు నుండి వాటర్ సప్లై కొరకు పైపులైన్స్ వర్క్ లకు సంబంధించిన ఓల్డ్ యన్ హెచ్ 5 రోడ్ లొ గల అక్కుపల్లి జంక్షన్ నుండి ఆర్డబ్ల్యూఎస్ ఆఫీసు వద్ద గల ఓవర్ హెడ్ ట్యాంకుల వరకు జరుగుచున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు.

# గ్రామానికి ఉపయోగపడేలా పనులు చేపట్టాలి




**పలాస, ఏప్రిల్ 15(వార్త) :** గ్రామానికి ఉపయోగపడేలా ఉండాలని అగ్నికుల క్షత్రియ సంఘ కుల పెద్ద పోతనపల్లి ఫోర్మారావు అన్నారు, మంగళవారం బొడ్డపాడు అగ్నికుల క్షత్రియ సంఘానికి చెందిన ఇటీవల కాలంలో మృతి చెందిన గేదెల చిన్నారావు భార్య కుల సభ్యురాలు భానుమతిని ఆ సంఘ పెద్దలు సంప్రదించారు. బొడ్డపాడు అగ్నికుల క్షత్రియ సంఘం అండమాన్ సంఘానికి స్వర్గీయ గేదెల చిన్నారావు జ్ఞాపకార్థంగా. బొడ్డపాడు శ్రీ జగదీశ్వర సంఘానికి కులానికి అనేకమైన సేవలు అందించిన చిన్నారావ్ జ్ఞాపకం చిరస్థాయిగా నిలిచి ఉండేలా. ఆ సంఘానికి ఏదో ఒక వస్తువు ఇవ్వాలని ఆలోచనతో కుల సభ్యులు పోతనపల్లి కూర్మా రావు తో సంప్రదింపులు చేశారు. ఆయన ఆలోచన మేరకు ఇటు కులానికి అలాగే గ్రామానికి ఉపయోగపడేలా ఉండాలి అని ఆలోచనతో మన సంఘ భవనం కాన్ఫిడెన్స్ హాల్ కోసం స్టేజ్ పోడియం ఇస్తే బాగుంటుందని ఆలోచన ఆమె ముందు ఉంచారు. భానుమతి పవన్ కులంగా స్పందిస్తూ పెడితే వెంటనే స్పందించి. ఆ గిఫ్ట్ కి అయ్యే ఖర్చు పంపించడం జరిగింది. ఆదివారము నాడు మన సంఘ భవనం వద్ద. మన కుల సభ్యులు యావన మంది సమక్షంలో గేదెల చిన్నారావు కుమారుడు వేణు సమక్షంలో మన కుల అధికారి పోతన పెల్లి దుష్యంత్ చేతుల మీదుగా ఓపెనింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గేదెల చిన్నారావు భార్య భానుమతికి బొడ్డపాడు అగ్నికుల క్షత్రియ సంఘం అండమాన్ తరఫునుంచి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కిక్కిర ఢిల్లీరావు, బొడ్డపాడు అగ్నికుల క్షత్రియ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## కె.నారాయణకు ఉత్తమ గ్రామీణ స్కూల్ అవార్డు

**మందస, ఏప్రిల్ 15(వార్త):** కె.నారాయణ హైస్కూల్ మరో అవార్డ్ సాధించింది. విద్యారంగంలో మంచి పేరున్న ఈ పాఠశాలకు ఉత్తమ గ్రామీణ పాఠశాల అవార్డ్ వరించింది. చెన్నైలోని ప్రతిష్టాత్మక ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ప్రిన్సిపల్ కాన్క్లేవ్ బెస్ట్ రూరల్ స్కూల్ అవార్డును బహూకరించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ రకాల అకడమిక్ కార్యక్రమాలు, ఏఐతో అనుసంధానమైన విభిన్న విద్యాబోధన, విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా రూపొందించబడిన కరికులమ్ వంటి వివిధ అంశాలను ప్రాతిపదికగా తీసుకుని ఈ అవార్డును పాఠశాల గెలుపొందిందని కె.నారాయణ పాఠశాల కరస్పాండెంట్ గుంట రోహిణిశంకర్, డైరెక్టర్స్ గుంట బుద్ధసూర్య, అరవింద్ నారాయణన్ తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషితోనే ఈ విజయం సాధ్యమైందన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో మరిన్ని విజయాలకు ఇదొక అద్భుతమైన ప్రారంభంగా భావిస్తున్నామని తెలిపారు.

## రాయితీ యంత్రాలు అద్దెకు ఇవ్వాలి




**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 15(వార్త):** రాయితీ తో ఏర్పాటు చేసిన కస్టమ్ హైరింగ్ సెంటర్స్‌లో ఉన్న పరికరాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యవసాయ అధికారి టీ.భార్గవి తనిఖీ నిర్వహించారు. తేలుకుంచి,బాలకృష్ణాపురం, లోద్దపుట్టి, బెల్లుపడ, కీర్తిపురం, కొల్లిగాం, బిర్లాంగి, రత్తకన్నా, కేదారిపురం గ్రామాలో కస్టమ్ హైరింగ్ సెంటర్ లో ఉన్న పనిముట్లు పరిశీలించి. రైతుల మేలు కోరకు అవసరమైన దానికంటే తక్కువ ధరకు రైతులకు అద్దెకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవ సాయ సహాయకులు మల్లేశ్వర రావు, ప్రవీణ్, హరిత, దీక్షిత్, వెంకటేష్, భవాని, నిర్మల పాల్గొన్నారు.

## పోర్టు రైల్వే లైన్ పరిశీలించిన ఆర్డీవో



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 15(వార్త):** మూలపేట పోర్టు రైల్వే లైన్ కోసం సేకరించిన భూములను కూర్మనాథపురం వద్ద టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి మంగళవారం పరిశీలించారు. రైల్వే లైన్ పనులు వేగవంతం చేయాలని పోర్టు అధికారులకు సూచించారు. మార్కెట్ వ్యాల్యూ ప్రకారం తన భూమికి పరిహారం ఇవ్వలేదని గ్రామానికి చెందిన కోట. రామ్మూర్తి ఆర్డిఓ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం అందరికీ ఒకేలా పరిహారం ఇవ్వడం జరిగిందని ఆర్డిఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ జి ఎం శంకర్, డిప్యూటీ తాసిల్దార్ హరి తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ కణితి వర్ధంతి వేడుకలు

**పలాస, ఏప్రిల్ 15(వార్త) :** : పలాస పరిసర ప్రాంతాల్లో ఎంతో మంది పేద ప్రజలకు వైద్యసేవలు, విద్యాసేవలు అందించిన శ్రీకాకుళం మాజీ పార్లమెంటు సభ్యులు స్వర్గీయ డాక్టర్ కణితి.విశ్వనాథం ద్వితీయ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పలాస లయన్స్ క్లబ్ ఆవరణలో ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు పైల.వెంకటరావు(చిట్టిబాబు), పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగా సాయికృష్ణ, పలాస-కాశీబుగ్గ పట్టణ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శిష్టు గోపీ, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంబటి ఆనందరావు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస మండలం అధ్యక్షుడు దువ్వాడ రవి, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ తలగాన కిషోర్, నెయ్యల శివ, డాక్టర్ కణితి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546